క్లుప్తంగా

ఉత్సవాల సమయంలో వైద్య సేవలు తప్పనిసరి

పాలకొల్లు అర్బన్‌: గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలు, తిరునాళ్ల సమయంలో ప్రభుత్వం తరపున ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డా. డి మహేశ్వరరావు సూచించారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలలో వాయుత్రిలింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శివాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఏఎన్‌ఎం సుశీల, ఆశ వర్కర్లు సేవలను ప్రత్యేకంగా అభినందించారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


కవిటంలో చిల్డ్రన్‌ పార్క్‌ను ప్రారంభించిన జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్‌

పోడూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. కవిటంలో నెట్‌క్రాకర్‌ ఇండియా సంస్థ సహకారంతో పరకాల ట్రస్ట్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోదావరి చిల్డ్రన్‌ పార్క్‌ను శుక్రవారం జెడ్పీటీసీ పెద్దిరాజు, సర్పంచ్‌ చుట్టుగుల్ల పూర్ణిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్య్ర సమరయోధులైన పరకాల కుటుంబం ఏర్పాటు చేసిన ట్రస్ట్‌ ద్వారా కవిటం పరిసర గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా పరకాల ట్రస్ట్‌ ఆధ్వర్యంలో మహిళాభవన్‌లో ఎంపీపీ సబ్బితి సుమంగళిసాగర్‌ చేతులమీదుగా 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గర్భిణులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించి సుమారుగా రూ.800 విలువైన పౌష్టికాహార కిట్‌లను ఉచితంగా అందజేశారు. ట్రస్ట్‌ ఛైర్మన్‌ పరకాల సూర్య మోహన్‌, కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రాజేశ్వరరావు, రఘు, శేఖర్‌, ఎంపీటీసీ కుక్కల సూరిబాబు, ఏఎంసీ మాజీ వైస్‌ఛైర్మన్‌ పడాల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌ కర్రి వెంకటరెడ్డి, మండ కాశీవిశ్వనాథరెడ్డి, ఉపసర్పంచ్‌ పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డి, కర్రి రామిరెడ్డి, మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ వై.నామగిరి, డాక్టర్‌ పోడూరి కృష్ణమూర్తి, ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్‌ ఎస్‌.సతీష్‌, డాక్టర్‌ జనార్దన్‌ పాల్గొన్నారు.

ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌ సీపీకే ఉంది


బూత్‌ కమిటీ కన్వీనర్లకు సిద్ధం కిట్లు పంపిణీ చేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: రాష్ట్రంలోని ప్రతి ఓటరును కలిసి ధైర్యంగా ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌ సీపీ కార్యకర్తలకు మాత్రమే ఉందని ఆపార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. యలమంచిలిలో శుక్రవారం నిర్వహించిన బూత్‌ కమిటీ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్‌ కమిటీ కన్వీనర్లందరికీ సిద్ధం కిట్లు గోపి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓదూరి భాస్కరరావు, బోనం బులి వెంకన్న, వినుకొండ రవి, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, ఉచ్చుల స్టాలిన్‌, మంద హరికుమార్‌, కొప్పాడి శ్రీనుబాబు, డేగల సూర్యప్రభ, బొంతు వెంకట కర్ణారెడ్డి, కల్యాణం గంగాధరరావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ పథకాలు


ములపర్రు పితాని వారి పాలెంలో పర్యటిస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

పెనుగొండ: అర్హులందరికీ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గ ఎన్నికల కన్వీనరు సాకా సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం పెనుగొండ మండలం పితాని వారిపాలెం 77వ బూత్‌లో నేను సిద్ధం.. నా బూత్‌ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ వెళ్లి వారి పథకాలను వివరించి సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. వైస్‌ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, జిల్లా ఎస్సీసెల్‌ కార్యదర్శి కేసరపల్లి రమేష్‌, నల్లిమిల్లి రాజబాబు, బూత్‌ అధ్యక్షుడు గుత్తుల గణేష్‌, సచివాలయ కన్వీనరు పితాని సత్యనారాయణ పాల్గొన్నారు.

స్త్రీ శక్తి స్వరూపిణి

పెనుగొండ: స్త్రీ శక్తి స్వరూపంగా పూజించిన ఏకైక ధర్మం భారతీయ సనాతన హైందవ ధర్మమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రేలంగి కుమార్‌ శంకర్‌ గౌడ్‌ అన్నారు. శుక్రవారం సిద్ధాంతంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శివరాత్రి, మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రవచించారు. జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత జెడ్పీ పాఠశాల అసిస్టెంట్‌ లైబ్రేరియన్‌ మల్లేశ్వరరావు(రాము)ను సత్కరించారు.

శివనామ స్మరణతో పులకించిన క్షీరారామం

- భక్తులతో పోటెత్తిన నత్తారామేశ్వరం
- శివాలయాల్లో ప్రత్యేక పూజలు

పాలకొల్లు సెంట్రల్‌: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పంచారామక్షేత్రం క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు వేకువజాము నుండే స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్లలో వేచిఉన్నారు. రాత్రి 8.35 గంటలకు జగజ్యోతి వెలిగించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామివారికి మల్లన్న పాగా అలంకరించారు. సుమారు 60 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేశారు. క్షీరారామలింగేశ్వరస్వామి సేవా సమితి, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, యునైటెడ్‌ కాపు క్లబ్‌ సభ్యులు, దాతలు ఉచిత ప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌ కోరాడ శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, పట్టణ సీఐ మంగాదేవి, ఎస్సై బాదం శ్రీనివాస్‌, పోలీసు సిబ్బంది, సచివాలయ ఉమెన్‌ ప్రొటెక్షన్‌ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. పట్టణంలోని మఠంవీధిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో వద్ద రాత్రి నిప్పుల గుండం ఏర్పాటు చేశారు.

కొత్తపేటలో భద్రకాళీ వీరభద్రస్వామి ఉత్సవాలు

పట్టణంలోని లాకుదిగువ కొత్తపేటలో భద్రకాళీ వీరభద్ర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఆన సంబరం ప్రారంభించారు. 500 మంది మహిళలు కలశాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. నిప్పుల గుండం ఏర్పాటు చేశారు.

త్రిలింగ క్షేత్రాల్లో వైభవంగా కల్యాణం, రథోత్సవాలు

పెనుమంట్ర: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలు శివనామస్మరణతో హోరెత్తాయి. ఆయా గ్రామాల్లో భక్తులు స్వామివారి దర్శనం కోసం శుక్రవారం తెల్లవారుజామునుంచి ఆలయాల వద్ద క్యూకట్టారు. త్రిలింగ క్షేత్రాలుగా పేరుగాంచిన నత్తారామేశ్వరం, జుత్తిగ, మల్లిపూడి గ్రామాల్లో వేంచేసియున్న ఉమా రామలింగేశ్వరస్వామి, ఉమా సోమేశ్వరస్వామి, ఉమా అగస్త్యేశ్వరస్వామి కల్యాణోత్సవాలు తెల్లవారు జామున వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు భక్తులు పెద్ద ఎత్తున అభిషేకాలను నిర్వహించారు. నత్తారామేశ్వరంలో ప్రవాస భారతీయులు తాడి వెంకటరెడ్డి, వెంకటకుమారి దంపతులు, జుత్తిగ సోమేశ్వర ఆలయంలో ఉమాసోమేశ్వరస్వామి ఆలయంలో సత్తిరాజు పవన్‌చంద్ర, శ్రీచందన దంపతులు, మల్లిపూడిలో అగస్త్యేశ్వర ఆలయంలో ఉమా అగస్త్యేశ్వర స్వామి వారికి గుడిమెట్ల బాలగంగాధరరెడ్డి, సరోజిని దంపతుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలు నిర్వహించారు. నత్తారామేశ్వరంలో దాతలు భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, వైజయంతి దంపతులు స్వామివార్లను దర్శించుకున్నారు. నత్తారామేశ్వరం, జుత్తిగ, మల్లిపూడిలో రథోత్సవాలను శ్రీరంగనాథరాజు, నర్సాపురం వైఎస్సార్‌సీపీ పార్లమెంట్‌ ఇన్‌ఛార్జ్‌ గూడూరి ఉమాబాల, జగదీష్‌ దంపతులు, రాష్ట్ర హౌసింగ్‌ కార్పొరేషన్‌ చైర్‌ పర్సన్‌ మేడపాటి షర్మిలారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్‌ పర్సన్‌ వెలగల వెంకటరమణ, జుత్తిగ, నత్తారామేశ్వరం సర్పంచ్‌లు తమనంపూడి వీర్రెడ్డి, వెలగల ధర్మారెడ్డి, ఉపసర్పంచ్‌ మల్లిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, గుత్తుల వెంకటేశ్వర్లు, మండల వైఎస్సార్‌ సీపీ మాజీ కన్వీనర్‌ కర్రి రామలింగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుడిమెట్ల బాలగంగాధర్‌రెడ్డి, దండు రామరాజు, తమనంపూడి అయ్యప్పరెడ్డి, కొవ్వూరి చిన్నారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌ ఛైర్మన్‌ గుడిమెట్ల మురళీరెడ్డి, మాజీ డైరెక్టర్‌ కర్రి రామారెడ్డి, కర్రి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జిన్నూరులో అన్నపూర్ణేశ్వరి ఆలయంలో..

పోడూరు: పెనుమదంలో ఉమా అగస్త్యేశ్వర స్వామి, పోడూరులోని మూలేశ్వర, రాజేశ్వర, కేశవస్వామివార్ల ఆలయం, జిన్నూరులోని చెన్నమల్లేశ్వరస్వామి ఆలయం, గుమ్మలూరులోని సోమేశ్వర స్వామి ఆలయాలు శుక్రవారం భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. జిన్నూరులో అన్నపూర్ణేశ్వరీలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, పాలకొల్లు ఏఎంసీ వైస్‌ఛైర్మన్‌ డీటీడీసీ బాబు, సర్పంచ్‌ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్‌ జమ్ము మృత్యుంజయ రావు తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

సర్వం..శివోహం

యలమంచిలి: మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

పాలకొల్లు అర్బన్‌: వాయుత్రిలింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శివదేవస్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు చేశారు. సంతాన ప్రాప్తికోసం దంపతులు అభిషేకాలు చేయించుకుని ఆలయ ఆవరణలో కొబ్బరిమొక్కలు నాటారు. అన్నదాన సమాజ కమిటీ ఆధ్వర్యంలో 30వేల మందికి పైగా భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈవో నామాల రంగరాజన్‌, మాజీ ట్రస్ట్‌ బోర్డు ఛైర్మన్‌ సాధనాల లక్ష్మి, ట్రస్టీలు సేవలందించారు. దగ్గులూరులోని ఉమా నీలకంఠేశ్వరస్వామిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారని ఈవో మల్లుల రవి తెలిపారు.లంకలకోడేరులో విశ్వేశ్వరస్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ నిర్వహించారు.టీటీడీ, దాస సాహిత్య ప్రాజెక్టు కళా బృందం ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన ఏర్పాటు చేశారు.


పాలకొల్లు సెంట్రల్‌: ప్రత్యేక అలంకరణలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి


పెనుమంట్ర: జుత్తిగలో సోమేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న శ్రీరంగనాథరాజు, గూడూరి ఉమాబాల


పెనుమంట్ర: నత్తారామేశ్వరంలో రథోత్సవం


పాలకొల్లు అర్బన్‌: శివదేవునిచిక్కాలలో శివదేవస్వామికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు


పెనుగొండ : వైభవంగా ఆచంటేశ్వరుని రథోత్సవం


పెనుగొండ : ఆచంటేశ్వరునికి క్షీరాభిషేకం


పెనుగొండ : సిద్ధాంతంలో కేదారేశ్వరుడు


పాలకొల్లు సెంట్రల్‌: క్యూలైన్లో వేచిఉన్న భక్తులు

భక్తులతో పోటెత్తిన ఆచంటేశ్వరాలయం

పెనుగొండ : ఆచంటేశ్వరాలయం శుక్రవారం భక్తులతో పోటెత్తింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. పార్వతీ అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. మాజీమంత్రి, వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరకువాడ శ్రీరంగనాథరాజు దంపతులు, వైఎస్సార్‌ సీపీ నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసాపురం డివిజన్‌ సత్యసాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో వాటర్‌ ప్యాకెట్లు అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్‌ బుద్ధిరాజు విద్యా సాగర్‌, కార్యనిర్వహణాధికారి రామచంద్రకుమార్‌, కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామి వారి రథోత్సవం వేడుకగా సాగింది. కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. పెనుగొండ సీఐ నక్కా రజనీకుమార్‌, ఎస్సై రాజ్‌కుమార్‌ లఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆచంట సర్పంచ్‌ కోట సరోజిని, కార్యదర్శి నాగబాబు పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పెనుగొండలో నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో, ఉమామహేశ్వర స్వామి ఆలయం, ఉమాఏకాంబరేశ్వర ఆలయం, చెరుకువాడలో ఉమా విశ్వేశ్వరస్వామి ఆలయం, సిద్ధాంతంలో కేదారేశ్వర, నందీశ్వర స్వామి దేవలో చంద్రశేఖర ఆలయం, ఇలపర్రులో శివాలయం, వడలిలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. సిద్ధాంతంలో వీరభద్రుని ప్రభల సంబరం కనుల పండుగగా నిర్వహించారు. పెనుగొండ నగరేశ్వరుని రథోత్సవం మేళతాళాలతో కనుల పండువగా నిర్వహించారు.

అన్నపూర్ణేశ్వరిదేవిని దర్శించుకున్న ఇన్‌చార్జి గుడాల గోపి

పోడూరు: జిన్నూరులో అన్నపూర్ణేశ్వరిదేవిని శుక్రవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధనలో పాల్గొన్నారు. గోపి వెంట ఆయన తనయుడు గుడాల సాయిబాలాజీ, ఏఎంసీ వైస్‌ఛైర్మన్‌ డీటీడీసీ బాబు, సర్పంచ్‌ జమ్ము బేబీ మహాలక్ష్మి తదితరులున్నారు.

భక్తులతో కిటకిటలాడిన దుర్గా లక్ష్మణేశ్వరాలయం

నరసాపురం రూరల్‌: శంభో హర హర మహదేవా అంటూ శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచి లక్ష్మణేశ్వరంలోని పురాణ ప్రసిదద్ధిగాంచిన దుర్గా లక్ష్మణేశ్వరస్వామి ఆలయం శివనామంతో మార్మోగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దుర్గాలక్ష్మణేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్‌, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, ఎన్నారై కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు తదితరులు ఆలయంలో పూజలు నిర్వహించారు. దాతలు అన్నసమారాధనలు నిర్వహించడంతోపాటు వాటర్‌ ప్యాకెట్లు, మజ్జిగ, అల్పాహార పొట్లాలను భక్తులకు ఉచితంగా అందించారు. ఉత్సవాలకు సంబంధించి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాల్లో ఉన్న అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించి పువ్వులు, గాజులు సమర్పించారు. ఈవో చాగంటి సురేష్‌నాయుడు, సిబ్బంది ఏర్పాట్లను పర్య వేక్షించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్‌ కంకటాల పెద్దిరాజు, దొంగ మురళీకృష్ణ, చాగంటి సత్యనారాయణ, కడలి రాంబాబు, ఉంగరాల రమేష్‌నాయుడు, పరసా శ్రీను, కడలి ఆదినారాయణ పాల్గొన్నారు.


నరసాపురం రూరల్‌: లక్ష్మణేశ్వరంలోని శివాలయంలో స్వామివారి పల్లకీ మోస్తున్న చీఫ్‌విప్‌ ముదునూరి ప్రసాదరాజు

కన్నుల పండువగా దుర్గా లక్ష్మణేశ్వర స్వామి రథోత్సవం

నరసాపురం రూరల్‌: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మణేశ్వరంలోని శ్రీదుర్గా లక్ష్మణేశ్వరస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకు వచ్చి రథంలో ఉంచారు. ప్రభుత్వ చీఫ్‌విప్‌ ముదునూరి ప్రసాదరాజు పల్లకీలో ఉత్సవ విగ్రహాలను తీసుకు వచ్చి రథోత్సవానికి ముందు కుంభం పోసి స్వామివారికి నైవేద్యం చూపారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఆలయ మాజీ ఛైర్మన్‌ కంకటాల పెద్దిరాజు, ఈవో చాగంటి సురేష్‌నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు

మొగల్తూరు: తీరప్రాంత శ్రీశైలంగా పేరుగాంచిన స్థానిక వడయార్‌పేటలోని స్వయంభూలింగేశ్వర వనమల్లికార్జుని స్వామి ఆలయంలో స్వామి దర్శనానికి భక్తులు శుక్రవారం భారీ ఎత్తున తరలివచ్చారు. వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక పార్వతీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో, ముత్యాలపల్లి భువనేశ్వరీ సమేత ముక్తేశ్వరస్వామి ఆలయంలో, కాళీపట్నం కాళీకేశ్వరస్వామి ఆలయంలోనూ, పేరుపాలెం చంద్రమౌళేశ్వరస్వామి ఆలయంలో, కొత్తపాలెం వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.


నరసాపురం రూరల్‌: దుర్గా లక్ష్మణేశ్వర స్వామి రథోత్సవం


మొగల్తూరు: పార్వతీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

కాపు కమ్యూనిటీ భవనాలు పూర్తి చేస్తాం


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న కాపు యువత, సంఘ నాయకులు

పెనుగొండ: గత ప్రభుత్వ పాలనలో కాపు కమ్యూనిటీ భవనాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మాజీ మంత్రి, వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పదేళ్ల నిర్లక్ష్యానికి గురై మధ్యలోనే నిలిచిన పెనుగొండలో కాపు కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు అందించి సహకరించిన మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును శుక్రవారం తూర్పుపాలెంలో పెనుగొండ కాపు యువత, కాపు సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి పాలనలో కాపు మహిళలకు అండగా కాపు నేస్తం పథకాన్ని అమలు చేశారన్నారు. ఎన్నో కాపు కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఆచంట నియోజకవర్గంలో పెనుగొండలో ఇప్పటి వరకూ రూ.20 లక్షల నిధులతో పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఆచంట మండలం పెనుమంచిలిలో కాపు కమ్యూనిటీ భవనం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఆచంట కాపుల పాలెంలోనూ కాపు కల్యాణ మండపం నిర్మాణ దశలో ఉందన్నారు. పెనుగొండలో కాపు కమ్యూనిటీ భవనాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


పాలకొల్లు అర్బన్‌: మహిళా ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు


పాలకొల్లు సెంట్రల్‌: వైద్యురాలిని సన్మానిస్తున్న వాసవి వనిత క్లబ్‌ సభ్యులు

పాలకొల్లు అర్బన్‌: మహిళలు అన్ని రంగా ల్లోనూ రాణించాలని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు ఏఎంసీ ఆవరణలో శుక్రవారంవైఎస్సార్‌ సీపీ రాష్ట్ర మహిళా విభాగం సహాయ కార్యదర్శి కర్రా జయసరిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఎంసీ ఛైర్మన్‌ సాలా దేవి, నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలను గుడాల గోపి శాలువాల, పూలమాలలతో సత్కరించారు. కర్రా జయసరిత 25 మంది ప్రజా ప్రతినిధులకు చీర, జాకెట్‌ బహూకరించారు. మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మద్దా చంద్రకళ, ఏఎంసీ వైస్‌ ఛైర్మన్‌ పెన్మెత్స వెంకట సూర్యనారాయణరాజు (డీటీడీసీ బాబు), ఏఎంసీ మాజీ ఛైర్మన్‌ సాలా నరసయ్య, ఎంపీపీ రావూరి వెంకటరమణ (బుజ్జి), వైఎస్సార్‌ సీపీ చింతలపూడి పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్‌ మాజీ ఛైర్మన్‌ యడ్ల తాతాజీ, రావూరి మురళీకృష్ణ, ఖండవల్లి వాసు, ఏఎంసీ పాలకవర్గ సభ్యురాలు కుసుమే ఝాన్సీ హేమలత, జిల్లా కార్యదర్శి కుడుపూడి నాగలక్ష్మి పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్‌ ఆధ్వర్యంలో..

పాలకొల్లు సెంట్రల్‌: స్థానిక వాసవి వనిత క్లబ్‌ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్య నర్సింగ్‌ హోమ్‌ వైద్యురాలు వంకాయల మాలతి, వృద్ధాశ్రమంలో పనిచేస్తున్న మహిళలను సన్మానించారు. క్లబ్‌ అధ్యక్షురాలు బొండాడ వినయ, సభ్యులు పాల్గొన్నారు.

సీసీ డ్రైయిన్‌, రోడ్లకు శంకుస్థాపన

పాలకొల్లు అర్బన్‌: పనులు చేసే సర్పంచ్‌లు ఉంటే గ్రామాలు త్వరతగతిని అభివృద్ధి చెందుతాయని వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం వెంకటాపురంలో రూ.10లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ డ్రెయిన్‌ పనులు ఈ నెల 2న శంకుస్థాపన చేశారు. గ్రామ యూత్‌ నాయకులు పెన్మెత్స వివేక్‌ వర్మ ప్రత్యేక శ్రద్ధతో ఈ డ్రెయిన్‌ పనులు కేవలం ఆరురోజుల్లో పూర్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న 4 కల్వర్టులకు, రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు గుడాల గోపి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిచారు. ఈ సందర్భంగా గ్రామంలో పునర్నిర్మించిన దివంగత నేత డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గుడాల గోపి ప్రారంభించారు. గ్రామంలో అసంపూర్తి కమ్యూనిటీ భవనాలను పూర్తి చేస్తామని, ప్రధాన డ్రెయిన్‌ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్‌ పెన్మెత్స పెన్మెత్స వెంకట సత్య శృతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ గుంటూరు పెద్దిరాజు, ఉపసర్పంచ్‌ పరసా పెద్దిరాజు, యూత్‌ నాయకులు పెన్మెత్స వివేక్‌ వర్మ, పార్టీ మండల కన్వీనర్‌ విప్పర్తి ప్రభాకరరావు, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, వైఎస్సార్‌ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పరసా సూరిబాబు, సర్పంచ్‌లు రుద్రరాజు శ్రీనివాసరాజు (వాసురాజు), విశ్వనాథం పేరయ్య, గుమ్మాపు పెద్దిరాజు, పొలిమేర వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ చింతపల్లి సాయిబాబు, ఎస్సీ సెల్‌ అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్‌, గవర కార్పొరేషన్‌ డైరెక్టర్‌ బొడ్డేటి సూర్యనారాయణ పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న పెన్మెత్స వివేక్‌వర్మను గుడాల గోపి శాలువాతో సత్కరించి అభినందించారు.